1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 326 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 23 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 326 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 23 November 2025 PAGES : 8 PRICE : 3/-

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి
# 'కలలకు రెక్కలు' పథకం అమలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 22)



వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉన్నత విద్య చదివే విద్యార్థినులకు 'కలలకు రెక్కలు' పథకాన్ని అమలు చేసేందుకు విధివిధానాలను సిద్ధం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. స్వదేశంతో పాటు విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకున్న విద్యార్థినులకు ఈ పథకం కింద సాయం అందిస్తామని తెలిపారు. శుక్రవారం ఉండవల్లి నివాసంలో.. కళాశాల విద్య, ఇంటర్మీడియట్, పాఠశాల విద్య, నైపుణ్యాభివృద్ధి-శిక్షణ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మహత్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. "విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు మార్గాలను సూచించేందుకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఉమ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు రెసిడెన్షియల్ కళాశాలల్లో సౌకర్యాల మెరుగుకు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. అనుమతులు లేకుండా నడిచే ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలి. ఐఐటీ, ఎన్ఐటీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించేలా చూడాలి" అని లోకేశ్ సూచించారు.

**డిప్లొమా కోర్సుల పాఠ్యప్రణాళిక మార్పు :** "పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 26 డిప్లొమా కోర్సుల పాఠ్యప్రణాళికలో మార్పులు చేస్తున్నాం. ఈ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు గుజరాత్‌కు చెందిన నామ్‌టెక్ సంస్థ రాష్ట్రంలో మూడు హబ్‌లు, 13 స్పోక్స్‌లను అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చింది. 83 ఐటీఐలను భారీ పరిశ్రమలతో అనుసంధానిస్తున్నాం. పీఎం కౌశల్ వికాస్ యోజన కింద 21,540 మందికి స్వల్పకాలిక శిక్షణ అందించడానికి కేంద్రం నుంచి అనుమతి లభించింది. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ, వర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో 485 ఉపాధి కల్పనా నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేశాం. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న విద్యార్థులతో మాక్ అసెంబ్లీని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి. డిసెంబరు 5న మెగా పీటీఎంను మరింత సమర్థంగా చేపట్టాలి" అని లోకేశ్ ఆదేశించారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాలు, -మిగతా 2లో

## జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు.. ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 22)

దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు.'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు.మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది -మిగతా 2లో

## ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ... శశిథరూర్ ఆసక్తికర పోస్టు

ఎన్నికల సమయంలో పరస్పరం విమర్శించుకున్న ట్రంప్, మమ్దానీ ఇటీవల ఇరువురి స్నేహపూర్వక భేటీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 22)



"ప్రజాస్వామ్యం అంటే ఇలాగే ఉండాలి. ఎన్నికల సమయంలో మీ సిద్ధాంతం, భావజాలం కోసం ఎంతవరకైనా పోరాడవచ్చు. కానీ ప్రజల తీర్పు వెలువడిన తర్వాత దేశ ప్రయోజనాల దృష్ట్యా అధికార, ప్రతిపక్షాలు పరస్పరం సహకరించుకోవాలి" అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీ ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల -మిగతా 2లో

## పుట్టపర్తిలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్


పుట్టపర్తికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 22)

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శనివారం పుట్టపర్తికి విచ్చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారా లోకేశ్, ఇతర ప్రజాప్రతినిధులు మిగతా 2లో

## దేశానికి ఎంత చేయగలనో అంతా చేశా



పూర్తి సంతృప్తితోనే వెళ్తున్నా

సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వెల్లడి

సంప్రదాయ వీడ్కోలు ధర్మాసనంలో ప్రసంగం


(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 22)

దేశానికి ఎంత చేయగలనో అంతా చేశానన్న పూర్తి సంతృప్తితోనే పదవీ విరమణ చేస్తున్నానని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలపాటు న్యాయవాదిగా, న్యాయమూర్తిగా పని చేసిన తాను ప్రయాణం ముగింపులో మళ్లీ న్యాయ విద్యార్థిగానే వెళ్తున్నానని తెలిపారు. ఆదివారం పదవీ విరమణ చేయనున్న జస్టిస్ బి.ఆర్.గవాయ్‌కు శుక్రవారమే చివరి పనిదినం. దీంతో సంప్రదాయ వీడ్కోలు ధర్మాసనాన్ని (సెర్మోనియల్) ఏర్పాటు చేశారు. ఇందులో సీజేఐతోపాటు నూతన సీజేఐగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తి జస్టిస్ కె.వినోద్ చంద్రన్ పాల్గొన్నారు. -మిగతా 2లో

## కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.. గ్రామస్థులతో ముఖాముఖి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 22)

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కుప్పం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దవంకలోని చెక్ డ్యామ్‌లో బోటులో ప్రయాణించి శ్రీ కనకనాశమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కాసేపు తమిళంలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం నాయనూరు,



దాసేగౌనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. కుప్పం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడా పీడీ వికాస్ మర్మత్, తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్‌తో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాపై నమ్మకంతో భూములిచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదు మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 22)

రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది.ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పెమ్మసాని అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. "రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ -మిగతా 2లో

## వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 22)

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చోటుచేసుకున్న రెండు వేర్వేరు సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో జరిగిన ఈ ఘటనలపై ఆయన స్పందిస్తూ.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి చికిత్స పొందుతూ మరణించారు.

ఆమెకు పాంటాప్రోజోల్ ఇంజెక్షన్ పడదని, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్నాయని కేస్ షీట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పీజీ వైద్య విద్యార్థిని నవంబర్ 20న అదే ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో అస్వస్థతకు గురైన ఆమెకు ఫిట్స్ వచ్చి, గుండెపోటుతో అదే రోజు రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు -మిగతా 2లో

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

2



# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శనివారం ఉలవపాడు మండల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో పెదపట్టపాలెం నందు కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర నాయకులు తోట మల్లికార్జున, జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు పాలవల్లి అమర్నాథ్‌రెడ్డి, మండల నాయకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్, మండల వాలంటరీ వింగ్ అధ్యక్షుడు ఆవుల రాంబాబు, మండల నాయుకులు చేజర్ల వెంకటరామిరెడ్డి, మానం సుబ్బారావు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల చిన్న సోమయ్య, మాజీ సర్పంచ్ ఆవుల జయరాం, పుల్ల హరిబాబు, చిన్ని గోవిందు, ఆవుల అనిల్, కే ముత్యాలు, చిన్ని శ్రీను, టి శ్రీను, టి ప్రసాద్, ఊటుకూరి వెంకట రమణయ్య, పి సునీల్, ఆవుల తిరుపతి, వి వెంకటేశ్వర్లు, ఏ విజయ్ కుమారి, వాయిల శాంతమ్మ, ఆవల భవ్య, వాయిల రమణయ్య, చిన్నిగోవింద్ స్వామి, వాయిల రామయ్య, వాయిల వెంకటేశ్వర్లు, పామంచి తిరుపతి, మండల సోషల్ మీడియా ఆలూరి మధు, ఇతర పార్టీ నాయకులు, అభిమానులు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, విజయవంతం చేశారు.

## మొదటిపేజీ తరువాయి

# వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కలలకు రెక్కలు' పథకం అమలు

ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు అనుమతించే అంశంపై అధికారులతో చర్చించారు. మంత్రి లోకేశ్ ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా వివిధ వర్సిటీల ప్రతినిధులతో జరిపిన చర్చల పురోగతిపైనా సమీక్షించారు. 50శాతం గ్లోబల్ వర్క్‌ఫోర్స్ విశాఖ నుంచే సిద్ధం కావాలన్నది సీఎం చంద్రబాబు మనోభీష్టమని చెప్పారు. ఉపాధ్యాయుల టెట్ అరత పరీక్షకు సంబంధించిన కేసు పురోగతిపై మంత్రి ఆరా తీశారు. విదేశీ విద్య పథకాన్ని ఎలా అమలు చేయాలన్న దానిపైనా చర్చించారు.

### ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండవు

ఉపాధ్యాయులకు ఇకపై బోధనేతర బాధ్యతలు ఉండవని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపైనే దృష్టిపెట్టాలని మంత్రి లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్‌తో మంత్రి భేటీ అయ్యారు. "గత 17నెలల్లో 424 సమస్యలను ఫ్యాప్టో ద్వారా నా దృష్టికి తెచ్చారు. ఇందులో 200 సమస్యలు పరిష్కరించాం. 81 పరిష్కార యోగ్యమైనవి కావు. 72 విజ్ఞాపనలు పాలసీ అంశాలకు సంబంధించినవి. 71 సమస్యలు.. కోర్టుల పరిధిలో ఉన్నాయి" అని లోకేశ్ వివరించారు.

# పుట్టపర్తిలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పుట్టపర్తికి చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

కూడా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ పర్యటనలో భాగంగా. ముందుగా ప్రశాంతి నిలయంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ సత్యసాయి యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 22)

సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. "విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని రాష్ట్రపతి అన్నారు.

# జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు.. ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# మాపై నమ్మకంతో భూములిచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదు మంత్రి నారాయణ

భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశమవుతుంది" అని పెమ్మసాని అన్నారు.

# ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ... శశిథరూర్ ఆసక్తికర పోస్టు

సమయంలో వీరిద్దరు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఆ తర్వాత వీరు సామరస్యంగా కలవడం విశేషం. వీరి మధ్య జరిగిన స్నేహపూర్వక సమావేశంపై శశిథరూర్ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు చేశారు. ప్రజాస్వామ్యం ఈ విధంగానే పని చేయాలని, ఇలాంటి స్ఫూర్తిని భారతదేశంలో కూడా చూడాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో తనవంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇటీవల శశిథరూర్ కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోదీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. మోదీని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉంది. శశిథరూర్‌కు బీజేపీ భావజాలం నచ్చితే ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాలని శశిథరూర్ అభిప్రాయపడ్డారు.

# వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లోపం కూడా ఈ ఘటనకు కారణంగా తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే వెలుగుచూసింది. అక్టోబర్ 2025తో గడువు ముగిసిన మందులను నవంబర్ 8న 55 ఏళ్ల రోగికి అక్కడి సిబ్బంది అందజేశారు. వాటిని వాడిన తర్వాత ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించింది.

ఈ రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాకినాడలో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి తక్షణమే సాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

# దేశానికి ఎంత చేయగలనో అంతా చేశా

ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్.. తన అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. సాయంత్రం సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలోనూ సీజేఐ మాట్లాడారు. 'మీ అందరి ప్రసంగాలు, మీ సెంటిమెంట్లు, అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కవితలు విన్న తర్వాత నా గొంతు భావోద్వేగంతో నిండిపోయింది. పూర్తి సంతృప్తితోనే నేను ఈ కోర్టు గదిని వీడుతున్నాను. అందరికీ కృతజ్ఞతలు' అని న్యాయాధికారులు, సీనియర్, యువ న్యాయవాదులతో కిక్కిరిసిన కోర్టు గదిలో సీజేఐ పేర్కొన్నారు.

# మినీ అంగన్వాడి కేంద్రాలను సాధారణ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 22)

మినీ అంగన్వాడి కేంద్రాలను సాధారణ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. అంగన్వాడి కేంద్రాల మిళితంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. గర్భిణీలు, బాలింతలకు మరిన్ని సేవలు అందించే క్రమంలో మినీ అంగన్వాడీ కేంద్రాలను సాధారణ అంగన్వాడీ కేంద్రాలుగా మార్పు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రీస్కూల్ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించడానికి వీలు కలుగుతుందని వివరించారు. ఆ మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 16 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వాటిని అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నామన్నారు. మినీ అంగన్వాడి కార్యకర్తలకు గౌరవ వేతనం రూ.ఏడు వేలు ఇస్తుండగా, మార్పు చేసిన తదుపరి రూ.11,500 లు గౌరవ వేతనంగా అందుకుంటారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి కేంద్రాలను మార్పులు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిఈఓ పురుషోత్తం, బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.







# కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలి

## మున్సిపల్ యూనియన్ నగర కమిటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్22)

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తక్షణమే అమలు చేయమని ఇచ్చిన జీవోను రద్దు చేయాలని మున్సిపల్ యూనియన్ నగర మున్సిపల్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో మస్టర్ పాయింట్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జీవోలు దగ్ధం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, కొర్నేపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 100 సంవత్సరాల నుండి అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్లకు కార్మికులను బలి పశువులు చేసే జీవోలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం పని గంటలు, కనీస భద్రత లేకుండా కార్మిక చట్టాలను తీసివేయటం దుర్మార్గ చర్య అని అన్నారు. మహిళకు నైట్ షిఫ్ట్‌లో విధులు నిర్వహించడాన్ని, మహిళల భద్రత పట్ల ఏ మాత్రం శ్రద్ధ లేకుండా లేబర్ కోడ్‌లను తీసుకురావటం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం, కార్మికశాఖ మంత్రి మెరుగైన వేతనాలు ఇస్తామని, సంవత్సరం పూర్తయిన తర్వాత గ్రాడ్యుటీ అమలు చేస్తానని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా సమ్మె హక్కును తీసివేయటం ఇది కార్మికవర్గం పై దాడిగా అభివర్ణించారు. తక్షణమే జీవోను ఉపసంహరించుకోవాలని లేని యెడల కార్మిక వర్గం పోరాటాలు ఉధృతం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వై రవి, సింహాద్రి, అరుణ కుమారి, ఎం బాబు, యు కుమారి, కే మోహన్‌రావు, ఆర్ రాములు, విజయమ్మ, అనిత, సంతోషమ్మ, కే ఆనంద్, సిహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# న్యాయస్థానాల్లో శులభతరంగా సేవలందించడానికి అవసరమైన సౌకర్యాలు



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు పరిపాలన న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 22)**

న్యాయస్థానాలలో ప్రజలకు సులభతరంగా సేవలందించడానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు పరిపాలన న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మార్కాపురం కోర్టు భవనాల సముదాయంలో 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి భవనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హైకోర్టు పరిపాలన న్యాయ మూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్యాయ స్థానాల్లో న్యాయ సేవలు అందించడానికి అవసరమైన భవనాలను నిర్మిస్తామన్నారు. న్యాయమూర్తుల నివా సాలకుఅవసరమైన భవనాలు నిర్మించడాని కిచర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. మార్కాపురం జిల్లా కేంద్రం చేయాలని ఈ ప్రాంత ప్రజల నుండి డిమాండ్ ఉందని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లా కేంద్రంలో కోర్టు భవనాలు నిర్మించ డానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మార్కాపురంలో కోర్టు భవనాలు నిర్మించడం చాలా

# పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

పశువులు ఆరోగ్యంగానే ఉంటేనే పాడి సమృద్ధిగా ఉంటుంది
పశువుల ఆరోగ్యానికీ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత
90 శాతం సబ్సిడీతో పశువుల కోసం మినీ గోకులాలు నిర్మించాం
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 22)**

రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ అన్నారు. శనివారం మండలంలోని ముప్పవరంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య ఆరోగ్య శిబిరంలో మంత్రి డాక్టర్ స్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశుదాణా, మందులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ



పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. పశువులు ఆరోగ్యంగానే ఉంటేనే పాడి సమృద్ధిగా ఉంటుంది. పశువుల ఆరోగ్యానికీ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. పశువుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాలోని అన్ని మండలాల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరాలు

4

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి

మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం
రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు
మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
జిల్లా కొండపిలో డ్వాక్రా మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య



**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 22)**

మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం జిల్లా కొండపిలోని వెలుగు ఆధ్వర్యంలో మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపి, జరుగుమల్లి, మర్రిపూడి మండలాలకు చెందిన మహిళలకు రూ.24 కోట్ల 15 లక్షల విలువైన చెక్కులు, రుణ యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి

(తరువాయి 4లో...)

# పారదర్శకతతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 22)**

ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకతతో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై శనివారం స్థానిక కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధరతో



ధాన్యం సేకరించడానికి బాపట్ల జిల్లా రంగం సిద్ధం చేశామని కలెక్టర్ అన్నారు. గ్రేడ్-ఏ క్వింటా రకం ధాన్యం ధర రూ.2,389లు కాగా, సాధారణ రకం ధాన్యానికి క్వింటా రూ.2,369లుగా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే క్వింటాకు రూ.69లు ధర పెరిగిందన్నారు. జిల్లాలో రెండు లక్షల 91 వేల 109 ఎకరాలలో ఒక లక్ష 66 వేల 553 మంది రైతులు వరి పంటను సాగు చేశారన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం అనుమతులిచ్చిందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఆన్ లైన్ ద్వారా మిల్లులు, రైతులను అనుసంధానిస్తున్నట్లు చెప్పారు. 117 కొనుగోలు కేంద్రాలను ఆర్‌ఎస్ కె లలో ఇప్పటికే ప్రారంభించామన్నారు. గతేడాదిలో 90 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. రైతులు ముందస్తుగా ఆర్.ఎస్.కె.లలో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. తదుపరి రైతులు స్లాట్ బుక్ చేసుకుంటే వారి మొబైల్ ఫోన్ కు తెలుగులోనే సమాచారం వస్తుందన్నారు. ఆన్ లైన్ ఆధారంగా సంపూర్ణ నిశిత పరిశీలన చేస్తామన్నారు. రైతులు తమకు కేటాయించిన సమయంలోనే (తరువాయి 4లో...)

# కనిగిరిలో ఆగిన నీటి రవాణా పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 22)**

కనిగిరిలో కొన్నేళ్ళుగా నీటి రవాణా సాగుతోంది. ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా చేస్తేనే ప్రజలకు నీటి కష్టాలు ఉండవు. గత వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నిర్లక్ష్యం కారణంగా నీటి రవాణాతో పాటు సాగర్ నీటి సరఫరా కు తరచూ అంతరాయం కలిగింది. కానీ ఎమ్మెల్యేగా ఉగ్ర నరసింహారెడ్డి వచ్చినప్పటి నుండి నీటి రవాణాతో పాటు సాగర్ జలాల సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టారు.

కనిగిరి పట్టణ ప్రజలకు నీటి కష్టాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. కనిగిరి పట్టణంలో నీటి రవాణా ఒక్క సారిగా నిలిపివేశారు. పట్టణంలో నీటి రవాణా ఆగిపోవడంతో ప్రజలు నీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి ట్యాంకర్లు ఎందుకు రాలేదో అర్థం కాక వార్డుల్లోని ప్రజలు ఒకింత ఆందోళనకు గురయ్యారు. నీటి రవాణా ను చేయించాల్సిన మున్సిపల్ అధికారులు తమకు పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆదాయం వచ్చే బిల్లులు పై మున్సిపల్ అధికారులు శ్రద్ధ చూపుతున్నారు. కానీ పేదలకు అందించాల్సిన నీటి విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో మున్సిపల్ అధికారులు చెప్పాల్సిన అవసరం ఉంది. ఆదివారం నుండి అయినా నీటి రవాణా కొనసాగించేందుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**టెండర్ ప్రక్రియ పట్టించుకోలేదు**

**కాంట్రాక్టర్ సద్గురు :** నీటి రవాణాకు సంబంధించి నా టెండర్ ప్రక్రియ గడువు ముగిసింది. మున్సిపల్ అధికారులు మరలా టెండర్ పిలువ లేదు. అధకారులను అడిగినా వారు పట్టించుకోలేదు. వర్క్ ఆర్డర్ లేకుండా నీటి రవాణా ఎలా చేయాలి? శనివారం నుండి నీటి రవాణా నిలిపివేశానన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి కూడా శనివారం రాత్రి తీసుకెళ్ళానన్నారు. నాకు తెలియదు

**మున్సిపల్ చైర్మన్ గఫార్ :** ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా ఆగిన విషయం తనకు తెలియదని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. నీటి రవాణా ఆగిన విషయమై మున్సిపల్ అధికారులతో మాట్లాడుతానన్నారు. పట్టణ ప్రజలకు నీటి కష్టాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# పాఠశాలకు పలు వస్తువుల బహుకరించిన ఉపాధ్యాయులు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 22)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అంబవరం నేతాజీరెడ్డి పదవీ విరమణ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, ఎస్ఎంసి చైర్మన్ వెన్నా రాజారాంరెడ్డి, సహచర ఉపాధ్యాయులు కలిసి సంయుక్తంగా మాట్లాడుతూ నేతాజీరెడ్డి వృత్తితో పాటు వజ్రోత్సవ కార్యక్రమంలో ఉత్సాహంగా, బాధ్యతాయుతంగా, చురుగ్గా పాల్గొన్నారన్నా రు. అంతేకాక ఉజ్జోత్సవ సందర్భంగా ఉపాధ్యాయుడైన నేతాజీరెడ్డి 2000 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్‌ను పాఠశాలకు బహుకరించాడు. మరల ఉద్యోగ విరమణ కానుకగా ప్రింటర్, స్కానర్‌ను కూడా పాఠశాలకు బహుకరించాడన్నారు. అదే విధంగా నేతాజీరెడ్డి పదవీ విరమణ రోజే పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నంద్యాల నాగేశ్వరరావు పబ్లిక్ అడ్రస్ సిస్టం ఫోర్టబుల్ మైక్‌ను పాఠశాలకు బహుకరించారు. నేతాజీరెడ్డి వృత్తి పట్ల శ్రద్ధాశక్తులు, అంకితభావంతో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా మంచి విద్యనందించి వారి మన్ననలను పొందిన నేతాజీరెడ్డి అని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, ఎస్ఎంసి చైర్మన్ వెన్న రాజారాంరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు నేతాజీరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభలోనే గ్రామ పంచాయతీ అభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 22)

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న పనరులతో పాటు రాబోయే మార్చి నెలాఖరు వరకు గ్రామీణ రహదారులు మురుగునీటి కాల్వలు అభివృద్ధి చేస్తామని యర్రగొండపాలెం మండల కన్వీనర్ వెంగళ్రెడ్డి అన్నారు. శనివారం ఎర్రగొండపాలెం మండలం పెద్ద గుడిపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రామ రావు నాయక ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన వెంగల్ రెడ్డి మాట్లాడుతూ పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు షెడ్ల నిర్మాణం, గడ్డి పెంపకం, ఇంకుడు గుంతలు, చెరువు పొలం గట్ల ఇరువైపులా మొక్కలు నాటడం, పంట కాల్వల్లో పూడికలు తీయడం ప్రభుత్వ భూముల్లో పెద్ద చెరువుల తవ్వడం వంటి పనులను అన్నింటికి ఈ గ్రామ సభల్లో ఆమోద ముద్ర వేసి చేస్తామన్నారు.స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట ఈ గ్రామ సభ ద్వారా గృహాసవరాలకు సంబంధించి విద్యుత్, కుళాయి కనెక్షన్లు, మరుగుదొడ్డు సౌకర్యం, వంట గ్యాస్ కల్పన, మంచినీటి సరఫరా వీధి లైట్లు ఏర్పాటు, డ్రెయినేజీ సౌకర్యం, సిమెంటు కాంక్రీటు రోడ్లు వంటి వాటిపై ప్రత్యేక నిర్ణయాలు తీసుకుంటారు అని తెలియజేశారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ -2047 భాగంగా స్వర్ణ గ్రామ పంచాయతీ అమలులో ఉపాధి హామీ పథకం పాత్ర పోషించేందుకు వీలుగా రూ.243 కోట్లతో మెటీరియల్ కాంపొండ్‌ను అందుబాటులోకి వస్తుంది. ఈ తరహా నిధులు వినియోగం ద్వారా చేపట్టే పనులపై ఒక నిర్దిష్ట రూపకల్పన ఈ గ్రామ సభల్లోనే అభివృద్ధి జరుగుద్ది అన్నారు. ఈ సభకు టీఎస్ శ్రీనివాస్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ వైదన కోటేశ్వరరావు మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల్లో శులభతరంగా సేవలందించడానికి అవసరమైన సౌకర్యాలు








సంతోషంగా ఉందని ఆయన అన్నారు. మార్కాపురం కోర్టు ప్రాంగణంలో భవనాల శంకుస్థాపనకు గతంలో ఇక్కడకు రావడం జరిగిందని చాలా తక్కువ వ్యవధిలో భవన నిర్మాణాలు పూర్తి చేశారని ఆయన చెప్పారు. సామాన్య ప్రజలకు న్యాయం అందించడానికి కోర్టు భవనాలు నిర్మించడం చాలా అవసరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్య అతిథి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ వై.లక్ష్మణరావు మాట్లాడుతూ మార్కాపురంలో మరో రెండు కోర్టు భవనాలు నిర్మించడం వల్ల ప్రజల ముంగిటికీ న్యాయ స్థానాలు వచ్చినట్లు ఉందని ఆయన అన్నారు. కోర్టుల్లో వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన అన్నారు. కోర్టు ప్రాంగణాల్లో అదనపు భవనాలు నిర్మించడం వల్ల కేసులు త్వరగా పరిష్కారమైతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ జిల్లాల విభజన నేపథ్యంలో ప్రకాశం జిల్లా అతిపెద్ద జిల్లాగా ఏర్పడిందని ఆయన అన్నారు. జిల్లాలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తుంటా రనిఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో భూములకు సంబంధించి సమస్యలు చాలా కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని అని చెప్పారు. మార్కాపురంలో అదనపు కోర్టు భవనాలు నిర్మించడం వల్ల కేసులు సులభ తరంగా పరిష్కారం చేయడానికి వీలలై తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి, అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజా వెంకటాద్రి, న్యాయాధికారులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.







# మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి



మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్వాక్రా మహిళలకు రుణాలు, స్వయం ఉపాధి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. జిల్లాలో డ్వాక్రా మహిళల సొమ్ము దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం.మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తోంది. ఎస్సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడికి మహిళలకు ఈ ఆటోలు ఇచ్చాం. మహిళల కోసం దీపం, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ అన్ని హామీలు అమలు చేస్తున్నాం. రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.





# పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

నిర్వహిస్తున్నాం. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పశువుల కోసం 90 శాతం సబ్సిడీతో మినీ గోకులాలు నిర్మించాం, పశువుల హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యమన్నారు. దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.పాడి రైతులకు సబ్సిడీకి దాణా, పశుగ్రాసం, మినరల్ మిక్చర్ ఇస్తున్నాం, పాడి రైతులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.





# పారదర్శకతతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

ధాన్యం తెచ్చుకోవాలన్నారు. రైతులంతా ప్రభుత్వాన్ని నమ్మారు, అందుకని వారికి మేలు చేయడానికే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందన్నారు. రైతుల ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ధాన్యం సేకరణలో సమస్యలు తలెత్తకుండా సేకరణ సిబ్బందికి మూడు పర్యాయలు శిక్షణ ఇచ్చామన్నారు. రైతులకు సందేహాలు, సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. బంగాళాఖాతంలో సాండియో అల్పపీడనం ఏర్పడుతుందని 24వ తేదీన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తం కావాలన్నారు. ధాన్య పడవకుండా తార్పాలిన్ పట్టాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రైస్ మిల్లుల నుంచి బ్యాంకు పూచికతతో ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దాన్ని సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేసామని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులు నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆర్ఎస్‌కెలలో పేర్లు నమోదు చేసుకున్న వారికి ముందుగా టోకెన్ ఇస్తారని, ఎప్పుడు రావాలో తేదీ నిర్ణయించి, సమయం వారి ఫోన్ కు సమాచారం వెళ్తుందన్నారు. 73373 59375 వాట్సాప్ నెంబర్ కు హాయ్ అని పంపితే మీకు స్లాట్ బుక్ చేస్తారన్నారు. ధాన్యం తెచ్చే రైతులు 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. తేమ అధికంగా ఉంటే ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టుకోవాలని సూచించారు. రైతులు ఏ ప్రాంతంలోనైనా తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చున్నారు. ధాన్యం సేకరణలో రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. 1,200వాహనాలు అవసరం కానున్నాయని అంచనా వేశామన్నారు. ఇప్పటికే 450 వాహనాలు పోర్టల్ లో నమోదు చేసుకున్నారని, ప్రతి వాహనానికి జిపిఎస్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. 2.50 లక్షల గోనె సంచులు సిద్ధంగా ఉంచామన్నారు. మిల్లర్ల వద్ద మరో 10లక్షల గోనె సంచులు ఉన్నాయన్నారు. అవసరమైతే కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైస్ మిల్లుకు విఆర్వోలను కస్టోడియన్ అధికారులుగా నియమించామన్నారు. ధాన్యం కొనుగోలు సేకరణ సిబ్బంది, డిసిఎంఎస్ సిబ్బందికి శిక్షణలు ఇచ్చామన్నారు. ప్రస్తుతం 117 ఆర్ ఎస్ కె లకు 330 తేమయంత్రాలు అందుబాటులో ఉంచామన్నారు. ఎఫ్ టి ఓ జనరేట్ అయితే మిల్లులకు ధాన్యం వెళుతుందని, 24 నుంచి 48 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాలలోకి నగదు జమ అవుతుందన్నారు. ఈ విషయాలపై రైతులకు గ్రామ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. గత ఏడాది కొనుగోలు చేసిన 500 టార్పాలిన్ పట్టలు అందుబాటులో ఉంచామని, మరో 1,100 టార్పాలిన్ పట్టలు కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు. అదనంగా మరొక వెయ్యి టార్పాలిన్ పట్టలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల సమస్య పరిష్కారానికి టోల్ ఫ్రీ నెం. 1967, జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెం. 7702806804 అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఈ విషయాలను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలోని ఆక్వాకల్చర్ విభాగం నందు ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు విశ్వవిద్యాలయం ఉపకులపతి డివిఆర్ మూర్తి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ గారు ఆల్ఫా మెరైన్ కంపెనీ ఎండి గౌరవనీయులు డి సుధాకర్ హాజరైనారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని డివిఆర్ మూర్తి మాట్లాడుతూ ఆక్వాకల్చర్ ఆక్వా కల్చర్ గూర్చి ప్రస్తుతం నెలకొన్న పరిణామాల గురించి అభివృద్ధిలో భారతదేశము ఆంధ్రప్రదేశ్ స్థాయి గురించి ఉద్యోగాల అవకాశాల గురించి ప్రసంగించారు. విద్యాలయ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నిర్మలమణి మాట్లాడుతూ ఆక్వా కల్చర్ ఉత్పత్తులు వాటి ఉపయోగాలు వ్యాపార వాణిజ్య రంగంలో ఎలా దోహదపడుతుంది వివరించారు. ఆల్ఫా మెరైన్ కంపెనీ, డి సుధాకర్ మాట్లాడుతూ ఆక్వాకల్చర్ నందుగల అపారమైన ఉద్యోగ అవకాశాలు ఆక్వా కల్చర్ రైతుల అభివృద్ధి వారి స్థితిగతులు ప్రస్తుతం ఆఖ్వరంగంలో నెలకొన్న పరిస్థితుల గురించి క్లుప్తంగా వివరించారు. ఆక్వారంగానికి ప్రభుత్వం రంగా అందించే ప్రోత్సాహ కార్యక్రమాల గురించి కూడా వివరించారు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఆక్వాకల్చర్ విభాగము ప్రయోగశాలకు మరియు విద్యార్థులకు ఆర్థిక సహకార సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆక్వా కల్చర్ విభాగం అధ్యాపకులు డాక్టర్ అశ్వత్ నారాయణ మరియు డాక్టర్ బి సురేస్ మాట్లాడుతూ ఆక్వాకల్చర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు సాధించిన అభివృద్ధిని పీపిటి ప్రజెంటేషన్ రూపంలో ప్రదర్శించి ఆక్వాకల్చర్ నందు గల అవకాశాలను రాబోయే కాలంలో జరిగే పరిస్థితుల గురించి విశ్లేషించారు. ఆక్వాకల్చర్ విభాగం 2023-25 సంవత్సరం విద్యార్థులకు 100% ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేసిన ఆక్వా కల్చర్ విభాగ అధ్యాపకులు డాక్టర్ అశ్వత్ నారాయణ, డాక్టర్ బి సురేష్ లను విశ్వవిద్యాలయ వీసీ, రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు డాక్టర్ ఏ భారతీదేవి అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విభాగధ్యాపకులు డాక్టర్ బి సురేష్ , చరిత్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ ఏ భారతీదేవి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. హర్షిణి కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం విభాగాధిపతి ప్రొఫెసర్ బి హరిబాబు అధ్యాపకులను విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.



# దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ను విరమించుకువాలి



## సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ

## రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

దండకారణ్యం ఉన్న ఖనిజ సంపదలను, భూగర్భ గణిజాలను విదేశీ సామ్రాజ్యవాద కంపెనీలకు కట్టబెట్టేందుకు, అందుకు అడ్డుగా ఉన్న ఆదివాసీలను, గిరిజనులను అత్యంత క్రూరంగా హింసించి చంపుతున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు పోరాటాలను ముమ్మరం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. శనివారం నాడు ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ముందు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రకాశం జిల్లా కార్యవర్గాలు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అడవుల్లోని గిరిజనుల కోసం, ఆదివాసుల కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తూ వారి హక్కుల కోసం కృషి చేస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులను ఆపరేషన్ కగార్ పేరిట అత్యంత దుర్మార్గంగా చంపుతున్నారన్నారు. ఒకవైపు శాంతి చర్చల పేరిట మావోయిస్టులు జనజీవనా ప్రవంతిలో కలవాలంటూ, మరొకవైపున దొరికిన వాళ్ళ ను దొరికినట్టే పట్టుకొని చిత్ర హింసలు గురిచేసి చంపేస్తున్నారన్నారు. ప్రజాస్వామిక బద్ధంగా ఎన్నికైన ఈ దేశ హొంమంత్రి మార్చి 30- 2026 కల్లా దేశంలో మావోయిస్టులు, నక్సలైట్లు లేకుండా నిర్మూలిస్తామని మాట్లాడటం చాలా దుర్మార్గమన్నారు. మరొకవైపు నక్సలైట్లు తర్వాత ఈ దేశంలో ఉన్న అర్బన్ నక్సలైట్ల అంతు చూస్తామని హిందూ మతోన్మాద శక్తులు బెదిరిస్తున్నాయని, అధికారంలో ఉన్న మీరు రాజ్యాధికారాన్ని అడ్డం పెట్టుకొని మనుషులను భౌతికంగా నిర్మూలించగలరే తప్ప, వారి సిద్ధాంతాలను నిర్మూలించలేరన్నారు. ఈ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం, ఉపాధి లేకపోవడం, దరిద్రం ఉన్నంతకాలం ప్రశ్నించే తత్వం ఉంటుందని, మీరు ఎంత మందిని చంపిన వాటి పరిష్కారం కాదన్నారు.. కనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్ రద్దు చేయాలనీ , పోలీసుల బలగాల చేతిలో ఉన్న మావోయిస్టులను కోర్టుకు హాజరు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావల సుధాకర్, జిల్లా కార్యదర్శి సియస్ సాగర్, సిఎల్సి నాయకుడు వీరాంజనేయులు, సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్డి స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు పిడిఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, పి కే యం జిల్లా కార్యదర్శి శ్రీను, ఏఐపీఎస్ఫ్ నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ, గిరిజా సంఘం నాయకులు పేరం సత్యం, వివో డబ్ల్యూ పద్మ, పిడిఎస్యు నాయకుడు రాజశేఖర్, ఐఎఫ్టియు ఆర్ మోహన్, హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె బేగ్, అరుణోదయ జాలన్న, కొంగర నరసింహం, తదితరులు, పాల్గొన్నారు.



# వైభవోపేతంగా అష్ట కాలభైరవ హవనం అందరు సుభీక్షంగా ఉండాలి



## మఠంపల్లి దక్షిణామూర్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

భూకైలాస క్షేత్రం వారణాసిలో రుద్ర సహిత అష్ట కాలభైరవ హవనం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రముఖ వేద పండితులు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఈమని రామావధాని, బనారస్ వేదిక విశ్వవిద్యాలయంలో అభ్యసించిన స్మార్త వేద పండితులు ఈ హొమ క్రతువులు చేశారు.తొలుత బటుక భైరవ, కాల భైరవ,ఇత్యాది అష్ట భైరవుల హవనం చేశారు. అనంతరం రుద్ర హొమం చేశారు. ప్రత్యేక పూజాది క్రతువులను వేద పండితులు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వేద పండితులు దక్షిణామూర్తి మాట్లాడుతూ ఇటువంటి అష్ట భైరవ హవనం చేయడం సమాజానికి ఎంతో మంగళ ప్రదం అన్నారు.పూర్వం రాజ్యంలో దుర్భిక్ష్యం తాండవించినప్పుడు కానీ శత్రువులు దండయాత్ర చేసే టప్పుడో ప్రజా రక్షణ, రాజ్య రక్షణ కొరకు రాజులు పండితుల చేత హవనాలు నిర్వహించేవారాని ఇతి హాసాలు చెబుతున్నాయన్నారు. నేడు కూడా ఇటువంటి యాగాదులు నిర్వహించడం వలన ఉగ్రవాదుల దాడుల నుంచి ప్రజల ప్రాణాలు ఆ అష్ట భైరవులు రక్షిస్తారని అన్నారు. అలాగే పారిశ్రామిక ప్రాంతల్లో కార్మిక రక్షణ కలుగుతుందన్నారు.రుద్రాంశ అయిన భైరవుల హవనం చేయడం వలన శత్రువుల పై విజయం సాధించ వచ్చునన్నారు. పైగా పరమ శివుడు కొలువై ఉన్న కాశీ క్షేత్రంలో అష్ట భైరవ హవనం చేయడం ఎంతో శక్తివంతం అన్నారు.ఇత్యాది హవనాలు వారణాసి క్షేత్రంలో చేయించిన యజ్ఞ కర్తలకు ఆ దేవ దేవుడు ఆశీస్సులు ఎల్ల వెళ్లలా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదని వక్కాణించ్చారు.



**సంతోషదాయకం....**ఇటువంటి హవనాది క్రతువులు చేసుకోవడానికి కాశీ క్షేత్రంలోని ఆంధ్రాశ్రమంలో అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషదాయకం అని హవన కర్తలు, వేద పండితులు దక్షిణామూర్తి అన్నారు.

**నిత్య నారాయణ సేవ...**ఆశ్రమ మేనేజింగ్ ట్రస్టీ వేమూరి సుందరశాస్త్రి మాట్లాడుతూ ఆంధ్రాశ్రమంలో నిత్యం నారాయణ సేవ, యతి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని, అలాగే హవనాది క్రతువులు, ఆశ్రమంలో కొలువైనున్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత మానసేశ్వరస్వామికి నిత్య అభిషేకాది క్రతువులు వేద పండితుల చేత చేయిస్తూ భక్తులకు పంచామృత, తీర్థాదులు ఇస్తున్నట్లు తెలిపారు. భక్తుల సహకారం తో యాగాది కార్యక్రమాలు కూడా చేయిస్తున్నట్లు చెప్పారు. అనంతరం హవనకర్తల చేత వేద పండితులు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మా కంపెనీ ప్రతినిధులు చెన్నారెడ్డి, శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 22)

పడమర కట్టకిందపల్లి ఎస్సీ కాలనీ నందు తల్లులు, గర్భవతులు, బాలింతలకు "బాల్య వివాహాల"పై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్వతి మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం అమ్మాయికి 18 ఏళ్ళు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని, అలాకాకుండా బాల్యవివాహాలు చేసిన , ప్రోత్సహించిన వారికి రెండేళ్ల జైలు శిక్ష, లక్ష జరిమానా లేదా రెండు కలిపి విధిస్తారని అన్నారు. బాల్య వివాహాల వల్ల చదువు మధ్యలో ఆగిపోవడం, చిన్నతనంలో గర్భం ధరించడం వల్ల పుట్టిన పిల్లల్లో తల్లుల్లో అనేక ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు వస్తాయని వాటి వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. బాల బాలికలందరినీ చదువుకునేలా ప్రోత్సహించాలని నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం , చదవనిద్దాం అని, పిల్లలను వ్యవసాయ పనులకు గాని, వెట్టి చాకిరి పనులకు పంపడం నేరమని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే 1098 హెల్ప్ లైన్ ను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెస్ కే బి. విమల, ఏఎన్ఎం పి. పద్మావతి ,ఆశా వర్కర్ టి .పద్మ అంగనవాడి కార్యకర్త షేక్ .రజియా బేగం సహాయకురాలు షేక్. రజిమున్నీసా బేగం ,గ్రామంలో గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# వీర రామాపురంలో ఎంజీఎన్ఆర్జీఎస్ గ్రామసభ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 22)

మండల పరిధిలో వీర రామాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆలా శాంతి కుమారి శివ పాల్గొని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ ఆదినారాయణ మాట్లాడుతూ కొత్తగా జాబ్ కార్డ్ కావలిసిన వారు అప్లికేషన్ పెట్టుకుంటే త్వరలో జాబ్ కార్డ్ మంజూరు చేస్తారన్నారు. ఈ గ్రామంలో చనిపోయిన వారి జాబ్ కార్డ్ లు తొలగించటం జరిగిందన్నారు.

అదేవిధంగా ఈకేవైసి చేయించుకొని వారి జాబ్ కార్డ్ లు తొలగించటం జరిగిందని తెలిపారు. ఈకేవైసి చేయించు కొనక జాబ్ కార్డ్ రద్దయితే వారికి మరొక అవకాశం కల్పించడం జరిగిందని వారు మరలా నూతనంగా అప్లికేషన్ పెట్టుకుంటే జాబ్ కార్డ్ ఇస్తామని చెప్పారు. గ్రామంలో ఐదుగురికి కాలనీలు (ఇల్లు) మంజూరయ్యాయని, వారందరికీ జాబ్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి మీకేమైనా సందేహాలు సమస్యలు ఉంటే తెలియజేయాలని సభను కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఆదినారాయణ, శ్యామ్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మాదాల మల్లికార్జున, పంచాయితీ కార్యదర్శి రాజేష్, విలేజ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుటూరి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కనమర్లపూడి వెంకట నారాయణ, కొండెపొగు రాబర్ట్, మోషే, దూదేకుల ఇమ్మయ, గోన నాగయ్య, కాంతారావు, గుంటూరి ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ జలాశయంలో మీనోత్సవం







(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 22)
మండల పరిధిలోని గుండ్లకమ్మ జలాశయంలో శనివారం జరిగిన మీనోత్సవం కార్యక్రమానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో 6 లక్షల చేప పిల్లలను గుండ్లకమ్మ జలాశయంలో వదిలారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), జలాశయ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో పాటు, మత్స్యకార శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూనం వెంకట సుబ్బారెడ్డి 14వ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)
కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం వెంకట సుబ్బారెడ్డి 14వ వర్ధంతి, వారి కుమారుడు అనిల్ రెడ్డి (మాజీ సర్పంచ్) మొదటి వర్ధంతి సందర్భంగా 23వ తేదీ ఆదివారం ఉలవపాడు మండలం బద్దిపూడి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుంది. గౌరవ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరవుతారు.

# రహదారి భద్రత పై అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 22)
కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మీ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రతి పౌరుడు యొక్క ముఖ్యమైన బాధ్యత అని రహదారి భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించిన యడల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా బైక్ నడిపే వాళ్ళు ఓవర్ స్పీడ్ చేయవద్దని డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న తర్వాతే వాహనములను నడుపవలెనని, ప్రతి ఒక్క డ్రైవర్ సోదరుడు మీరు డ్రైవింగ్ కి వెళ్ళేటప్పుడు గాని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు గాని మీరు మీ యొక్క కుటుంబాన్ని గుర్తు చేసుకోండి అని, అదేవిధంగా మీ యొక్క డ్రైవింగ్ డాష్ బోర్డు నందు మీ ఫ్యామిలీ ఫోటో పెట్టుకోండి అదిచూసినప్పుడన్న మీరు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ఇటీవల కందుకూరు నియోజకవర్గ పరిధిలో రోడ్డు ప్రమాదములలో ఎక్కువ శాతం ఓవర్ స్పీడ్ వల్ల యువత ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని తెలియచేశారు. రోడ్డు భద్రత అంటే ప్రమాదాలను నివారించడం, రహదారి వినియోగదారులను సురక్షితంగా ఉంచడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం**
**ఇమామ్, మౌజాన్ లకు గౌరవ వేతనం కల్పించింది చంద్రబాబు**
**ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించిన ముస్లిం పెద్దలు**

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 22)
తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇమామ్, మోసాన్ లకు 90 కోట్ల రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన నేపథ్యంలో, కందుకూరు నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు, మత పెద్దలు ఎమ్మెల్యే నాగేశ్వరావుని స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇమామ్, మోసాన్‌లకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్రమాన్ని 2014లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమల్లోకి తెచ్చారని గుర్తు చేశారు. కందుకూరులో తాను విజయం సాధించడంలో మైనార్టీ సోదరులందరూ ఎంతో కష్టపడ్డారని, వారిని తాను ఎప్పుడు మరిచిపోనని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ ముస్లిం సోదరుడు వచ్చినా, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేస్తున్నారని చెప్పారు, పట్టణంలోని కోటకట్ట వీధిలో కబరస్తాన్ అభివృద్ధికి 25 లక్షలతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సుందరయ్య నగర్‌లో ఇంటింటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేశామన్నారు. అన్ని వీధులు సిసి రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. లింగసముద్రం మండలం పెదపవనిలో ముస్లిం మైనార్టీలకు




సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైతే, స్థానిక ముస్లిం సోదరుల అవసరాల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయించామని చెప్పారు. కందుకూరు పట్టణంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నశీర్, షేక్ ఖాదర్బాషా, జియవుద్దీన్, సయ్యద్ మూస, సయ్యద్ అస్మతుల్లా, షేక్ సలీం, షేక్ గౌస్ బాషా, సయ్యద్ ముస్తాక్, షేక్ సుభాని, గౌస్ బాషా, భాష, ఖుద్దూస్, సయ్యద్ జహీర్, హఫీజ్, నాయబ్ రసూల్, షేక్ నజీర్ భాష, కాలేషా, షేక్ రఫీ, షేక్ వలిభాష, ఆరిఫ్, రహమతుల్లా, అన్ని మసీదుల అధ్యక్షులు, ఇమామ్, మౌజన్ పాల్గొన్నారు.

# మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలి

**ఐద్వా జిల్లా స్థాయి శిక్షణా తరగతుల్లో**
**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి వి కొండారెడ్డి పిలుపు**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)
సమాజాన్ని అనాగరిక స్థితిలోకి తీసుకువెళ్లే మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ముఖ్య కార్యకర్తల శిక్షణా తరగతులు స్థానిక ఎల్బీజీ భవన్ లో శనివారం రెండవ రోజు జరిగిన క్లాసులో మాట్లాడుతూ సమాజాభివృద్ధికి, మహిళల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి రాజ్యాంగం మహిళలు కు కల్పించినహక్కులను కాల రాస్తా ఉందని, మహిళలు పోరాడి సాధించుకున్న అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, సనాతన సాంప్రదాయాలు మూడ భావాలు పెంచేందుకు మహిళలను వంటింటికే పరిమితం చేసేటువంటి చర్యలకు పాల్పడితాఉందని అన్నారు. ఒకవైపు శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెంది మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోతున్నటువంటి పరిస్థితుల్లో మహిళలను సమాజాన్ని వెనక నెట్టే మనువాద భావజాలాన్ని ప్రజలపైన, మహిళలు పైరుద్దుతా ఉందని విమర్శించారు. వీటిని మహిళలు చైతన్యవంతంతో ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల, నాయకులు జి ఆదిలక్ష్మి, కే లక్ష్మీ ప్రసన్న, ఎస్కె నాగూర్ బి, కే ధనలక్ష్మి, పి రత్నం, కే రాజేశ్వరి, బి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన వరి ధ్యానం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**వరిలో తేమ 17 శాతం కంటే తక్కువగా ఉండాలి**
**ఏ గ్రేడ్ వరి రకం రూ.2389**
**సాధారణ రకం రూ.2369**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 22)
జిల్లాలో రైతులు పండించిన వరి ధ్యానం ప్రభుత్వం కొనుగోలుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం చెరుకుపల్లి మండలం, గుడువల్లి గ్రామం నందు రైతు సేవా కేంద్రం లోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి రైతు పండించిన వరి ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవ్వరు కూడ ఆందోళన పడవలసి అవసరం లేదని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన అందరికి గోని సంచులు,టారపల్ పట్టాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు వరి ధాన్యమును బాగా ఎండిన తర్వాత నే మీ సమీపంలోని వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. వరిలో 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా రైతులు గుర్తించుకోవలన్నారు. ఏ గ్రేడ్ వరి రకం రూ.2389, సాధారణ రకం రూ.2369 ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 117 కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గత సంవత్సరంలో జిల్లాలో 90 వేల క్వింటాలు కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 2 లక్షల క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరాఫరాలశాఖ డి యం శివపార్వతి, డిఎస్ఓ సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.



# కరేడు సెక్టార్ పరిధిలోని ఉప్పరపాలెం, రామకృష్ణాపురం అంగన్వాడీ కేంద్రాలలో ఈసీసీ డే కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)
ఉలవపాడు మండలంలోని ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో ఉన్న కరేడు సెక్టార్ నందు సిడిపిఓ మాధవి లత సూచనల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఈసిసిఈ డే కార్యక్రమం ఉప్పరపాలెం రామకృష్ణాపురం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి బిడ్డ మూడు సంవత్సరములు నిండి ఉన్నవాళ్లు అంగన్వాడి కేంద్రంని ఖచ్చితంగా ఉపయోగించుకోవాలి. అంగనవాడి కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్య మరియు బిడ్డకు శారీరక, భాషా, సాంఘిక అభివృద్ధి, మేధాబి వృద్ధికి సంబంధించిన ఆటలు పాటలతో చక్కటి విద్య అనేది అంగన్వాడి కేంద్రం నందు జరుగును. ఎంతో చక్కటి మెటీరియల్ బిడ్డకు అందుబాటులో ఉండటం బిడ్డ మైలురాళ్ళు కూడా చక్కగా అభివృద్ధి చెందుతాడు. ప్రతి ఒక్కరూ బిడ్డలను అంగన్వాడి కేంద్రములకు పంపించాలి 3 – 6 సంవత్సరంలోపు బిడ్డలందరికీ ఆధార్ శీల బాగా ఉపయోగకరంగా ఉంటుందని అందరూ అంగన్వాడీ కేంద్రంని వినియోగించుకోవాలని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలతో పెట్టుబడుల అవకాశాల పై చర్చ




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 22)
హైదరాబాద్‌లో మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 'ఇన్వెస్ట్ మధ్యప్రదేశ్' పారిశ్రామిక సదస్సులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పాల్గొని దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. ఫార్మా , బయోటెక్ రంగాలపై ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశంలో బీడీఎంఏఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడుల అవకాశాల గురించి చర్చించారు.

# స్వామిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

స్వామిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్‌లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే చేసి గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వామిత్వ కార్యక్రమం చేపట్టగా, ఇప్పటికి 4440 గ్రామాల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సింగరాయకొండ మండలంలో 5 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ రీ సర్వే వలన గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్వమిత్వ సర్వే ద్వారా రెవిన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో భాగస్వాములు అయి సహకరించినందుకు గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంతో పనిచేస్తున్నదన్నారు. గత ప్రభుత్వ కాలంలో అన్నా క్యాంటిన్ లను మూసి వేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరిగి అన్నా క్యాంటిన్లను తెరిపించడం జరిగిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. మహిళలకు ఉచిత బసు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 6 వేల రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, పేదల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి హక్కులను స్పష్టం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు మూలగుంటపాడు గ్రామంలో 108 సర్వే నెంబర్ విషయంలో నెలకొన్న సమస్యకు ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. యజమానులకు భూములపై స్పష్టమైన హక్కులను కల్పించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే స్థిరాస్తికి సంబంధించిన వివరాలు సమగ్రంగా ఉండాలని, ఈ దిశగానే ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. భూ ఆక్రమణలు తొలగించి యజమానులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. మాల కార్పొరేషన్ చైర్మన్ పి విజయకుమార్ మాట్లాడుతూ భూ వివాదాలు పరిష్కరించాలని ప్రజల నుంచి ఎక్కువగా విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా స్వామిత్వ కార్యక్రమాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీ ఆధారంగా స్థిరాస్తులను వాటి హక్కుదారులతో ప్రభుత్వం మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్టస్థాయి క్రీడలకు కరేడు విద్యార్థి ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 22)

ఒంగోలు నవోదయ స్కూల్ నందు జరిగిన ఎస్‌జీఎఫ్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ సెలక్షన్స్ అండర్ 17 డిస్కస్‌త్రో నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరేడు విద్యార్థి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. సదరు ఎంపిక కాబడిన విద్యార్థి 24,25 తారీకుల్లో వినుకొండ లయోలా కాలేజీలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పిడి శ్రీనివాసులు తెలియజేశారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 22)

లింగ నిర్ధారణ సప్త వ్యక్త నేరమని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మల్లేష్ అన్నారు. శనివారం బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో పరిధిలోని బద్వేల్ ఎన్జీవో హోం నందు డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ నందు ప్రైవేట్ హాస్పిటల్ నందు స్కానింగ్ జరిగి ఉంటే ఆడ, మగ అని చెప్పకూడదనీ, లింగ నిర్ధారణ చేయడం పెట్టారీత్య నేరమని నిర్ధారణ చేసి చెప్తే జైలుశిక్ష మరియు జరిమానా విధించబడుతుందని చెప్పడము జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రైవేట్ హాస్పిటల్ వైద్యాధికారులు వైద్యులు మహేశ్వరరెడ్డి, శరత్ చంద్ర, శ్రీనివాసులు, స్వామ్య, హెల్త్ సూపర్వైజర్స్ శివరామిరెడ్డి, డి వెంకటేశ్వర్లు, కే వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## యంఈఓలు వారానికి రెండు రోజులు పాఠశాలలు తనిఖీ చేయాలి

### తల్లికి వందనం పెండింగ్ లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 22)

మండల విద్య శాఖ అధికారులు వారానికి రెండు రోజులు తప్పని సరిగా పాఠశాలలు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని న్యూ విసి హాల్ నందు వ్యవసాయ, గ్రామ సచివాలయం,వార్డు సచివాలయాలు, విద్య,పంచాయతీ శాఖల కు సంబంధించి వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరి రాలేదని, ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఎంఈఓ లను ఆదేశించారు, వ్యవసాయ, గ్రామ వార్డు సచివాలయాలు, పంచాయితీ శాఖల ద్వారా గ్రామస్థాయిలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి డిపిఓ ప్రభాకర్‌రావు, డిఇఓ పురుషోత్తం, గ్రామ వార్డు సచివాలయాల డిఎల్‌డి ఓ






## పదోన్నతిపై వెళ్లిన అధికారులకు సన్మానం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 22)

మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తూ డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతిపై వెళ్లిన వి శ్రీనివాసు, రాయవరం గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ పంచాయతీ అభివృద్ధి అధికారిగా పనిచేయుచు పదోన్నతి పై డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వెళ్లిన ఎస్ మోహన్ రావు ఇరువురికి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సాయంత్రం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఏపీవో, పంచాయతీ అభివృద్ధి అధికారులు, కార్యాలయ సిబ్బంది చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ పంచాయతీరాజ్‌శాఖ నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖ బలోపేతం అవుతుందన్నారు. ఉద్యోగులందరూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంచి పేరు ప్రభుత్వానికి తేవాలని కోరారు.



## దివ్యాంగులకు ఎల్‌ఎల్‌ఆర్ మేళ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

జాయింట్ కలెక్టర్ ఆదేశంలో మేరకు జిల్లాలో ఉన్న డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్ సుశీల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎల్ ఎల్ ఆర్ మేళ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 57 మంది అప్లై చేసి ఉన్నారు. తదుపరి 57 మంది ఉత్తీర్ణులై ఎల్‌ఎల్‌ఆర్ లు పొంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, ఏడి డిజైనర్ సువార్త సూపర్డెంట్ హాజరయ్యారు.

## శ్రీగిరి గోశాలలో భక్తులకు అందుబాటులో టీటీడీ నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్లు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన 2026 నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల విక్రయ కేంద్రాన్ని శనివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ విభాగమైన శ్రీగిరి గోశాలలో ప్రారంభించారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝూన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి లతోపాటు శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ టీటీడీ డైరీలు క్యాలెండర్లు తక్కువ సంఖ్యలో వచ్చినందున భక్తులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క డైరీ క్యాలెండర్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందని భక్తులు ఈ విషయంలో శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులతో సహకరించాలని కోరారు.

# మండలంలో ఉపాధి హామీ పనులపై గ్రామసభలు

## సచివాలయంలో ప్రత్యేక గ్రామసభ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 22)
మండలంలోని మణికేశ్వరం గ్రామంలో గల సచివాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామసభ జరిగింది ఈ కార్యక్రమానికి ఏపిఓ కోటేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో జరిగిన పనులు గురించి వెల్లడించారు.మరణించిన లేదా వివాహం చేసుకున్న వారి పేర్లను ఉపాధి హామీ జాబ్ కార్డుల నుండి తొలగించడం జరిగిందని, కొత్తగా వివాహమైనవారు కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న వారందరూ ఉపాధి పనులకు వెళ్లాలని, దీనివల్ల గ్రామాభివృద్ధి జరగడంతో పాటు, తమ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ గరిష్ట సంఖ్యలో పనిదినాలను పూర్తి చేసుకోవడం ద్వారా పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ,బలరామిరెడ్డి, మస్తాన్ వలి, ఉపాధి హామీ టిఏ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ పనుల పై గ్రామసభ ఏపీవో శైలజ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 22)
ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రామావత్ అరుణా బాయి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఏపీవో శైలజ మాట్లాడుతూ ఉపాధి హామీలో జాబ్ కార్డులు కలిగిన ప్రజలందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. ఉపాధి హామీలో ఈకేవైసీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో పశువులు మేకలు గొర్రెలు క్యాటిల్ షెడ్ల నిర్మాణం గడ్డి పెంపకం ఇంకుడు గుంతలు చెరువు పొలం గట్ల ఇరువైపులా మొక్కలు నాటడం రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేయడం పంట కాల్వల్లో పూడికలు తీయడం ప్రభుత్వ భూముల్లో పెద్ద చెరువుల తవ్వడం వంటి పనులను అన్నింటికి ఈ గ్రామ సభల్లో ఆమోద ముద్ర వేసి చేస్తామన్నారు. గ్రామ పంచాయతీ ఉపాధి హామీ పథకం పాత్ర పోషించేందుకు వీలుగా మెటీరియల్ కాంపౌండ్‌ను అందుబాటులోకి వస్తుంది. ఈ తరహా నిధులు వినియోగం ద్వారా గ్రామాలలో చేపట్టే పనులపై ఒక నిర్దిష్ట రూపకల్పన ఈ గ్రామ సభల్లోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ భాయ్, ఉపాధి హామీ పథకం జేఈ పాలపర్తి రమేష్, పంచాయతీ కార్యదర్శి పోట్ల రామసుబ్బయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరి మాల్యాద్రి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 22)
కందుకూరు మండలంలోని ముప్పరాజువారి కోష్టాలు వద్ద కల్లూరి మాల్యాద్రి ఇటీవల మరణించారు. కల్లూరి స్వగృహం వద్ద జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మాల్యాద్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల విజయ శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, గుల్లా సుధాకర్, గడ్డం మాలకొండయ్య, ముప్పరాజు శ్రీహరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

---



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 22)
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి పంచాయతీలోని గ్రామ సచివాలయంలో గ్రామ సభలు ఎంపీడీవో, ఎపిఓ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచులుతో నిర్వహించారు. ఈ గ్రామ సభలు ప్రధానంగా మూడు విషయాల పై మాట్లాడారు. ఉపాధిహామీలో జాబ్ కార్డులు కలిగిన ప్రజలందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. ఉపాధి హామీలో ఈకేవైసీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే క్రొత్త జాబ్ కార్డ్‌లు, జాబ్ కార్డ్ లో

### ఉపాధి కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి
### జాబ్ కార్డులు, పని కల్పించుట, పనుల సమీకరణ పై ప్రత్యేక చర్చ

యాడింగ్, ముఖ్యంగా పెళ్లి అయిన వారికి విడిగా రేషన్ కార్డు ఉంటే భార్య భర్తలకు కొత్త జాబ్ కార్డ్ ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. అలాగే పెళ్లి చేసుకుని పోయిన వారిని ఇక్కడ తొలగించడం జరుగుతుంది.తొలగించిన తర్వాత ఆ గ్రామాల్లో ఉపాధి జాబ్ కార్డ్ తీసుకోవాలని సూచించారు. అలాగే పెళ్లి చేసుకుని ఇక్కడకు వచ్చిన వారి జాబ్ కార్డ్ కూడా అక్కడ తోగించుకొని వస్తె వెంటనే ఇక్కడ జాబ్ కార్డ్ కల్పిస్తామని వారు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డ్ ఇవ్వటం జరుగుతుందని




తెలియజేశారు. ఉపాధి పని కావాలి అంటే ముందుగానే డిమాండ్ ఫామ్ వ్రాసి ఇవ్వాలని అప్పుడు పని కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరానికి పనులు కూడా ముందుగానే గుర్తించి ప్రతి జాబ్ కార్డ్ కి 100 పని దినాలు పూర్తిగా పని కల్పించే విధంగా చూస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు, సర్పంచులు ఉపాధి హామీ మేట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

# ఏపీ ఎన్జీవో ఒంగోలు తాలూకా ఎన్నికలు ఏకగ్రీవం
## అధ్యక్షులుగా కొత్తపల్లి మంజేష్
### మహిళ అధ్యక్షురాలిగా ఎస్ జ్యోతి
### నూతన కమిటీలను అభినందించిన పలువురు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 22)



ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఒంగోలు పట్టణ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. నామినేషన్ ప్రక్రియ ఏపీ ఎన్జీవో హెూం నందు ఎన్నికల అధికారి కె శివకుమార్ చే ప్రారంభమైంది. ఒక్కొక్క పోస్టు ఒక్కొక్క అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షులుగా కొత్తపల్లి మంజేష్, కార్యదర్శిగా ముగ్దుమ్ షరీఫ్, కోశాధికారిగా పాతూరి శ్రీనివాసులు, సహాధ్యక్షులుగా పి వీరయ్య, ఉపాధ్యక్షులుగా డాక్టర్ కే వెంకటేశ్వరరావు, కె ప్రభాకర వర్మ, ది అంకబాబు, బి రామకృష్ణారెడ్డి, ఎస్ నారాయణమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్ కరిముల్లా, సంయుక్త కార్యదర్శిగా ఆర్ వందనా శామ్యూల్, సంయుక్త కార్యదర్శులుగా పి రవికుమార్, ఎం శ్రీనివాసులు, షేక్ జిలాని, పి వెంకటేశ్వర్లు, జి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కె రత్నాకర్ బాబు, వై శివప్రసాద్, బి షాలోమ్ రాజు, జి సాయి కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా విభాగం చైర్ పర్సన్‌గా ఎస్ జ్యోతి, కోచ్ చైర్ పర్సన్‌గా ఐ అలేఖ్య, వై సంతోష కుమారి, వైస్ చైర్మన్‌గా జి దీప్తి, ఎం మల్లిక, సిహెచ్ మస్తాన్, ఆర్ మనీలా కుమారి, పి కవిత, కన్వీనర్‌గా జి సుప్రియ, కో కన్వీనర్‌గా ఐ అరుణ ప్రణతి, జాయింట్ కన్వీనర్‌గా కె లావణ్య, ఎం సుజాత, కె భూషమ్మ, బి యామిని, ఆర్గనైజింగ్ కన్వీనర్‌గా డి దేవమ్మ, కల్చరల్ కన్వీనర్‌గా కె కిరణ్మయి, పి రోహిణి, స్పోర్ట్స్ కన్వీనర్‌గా డి శివజ్యోతి, ది ఆశాలత, క్యాషియర్‌గా ఎస్ స్వర్ణలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఎన్నికల అధికారి శివకుమార్, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు కే శరత్‌బాబు, జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి, తదితరులు అభినందించారు.




---

# యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 22)
గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో కార్తీక మాస సందర్భంగా గంగమ్మ – గౌరమ్మ దేవతలకు ప్రతి నిత్యం పూజలు చేయడం జరిగింది. శనివారం ఆలయ చైర్మన్ చల్లా నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దాదాపు 800 మంది యాదవ సభ్యులు సామూహికంగా కే.యస్.పల్లె దగ్గర ఉన్న భీమ లింగేశ్వర స్వామి ఆలయ సమీపంలోని సగిలేరు వాగులో గంగమ్మ గౌరమ్మలను నిమజ్జనం చేయడం జరిగింది. తదనంతరం గిద్దలూరు నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి జింకా. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరై ప్రసంగిస్తూ యాదవ సామాజిక వర్గం తన గెలుపులో ప్రధాన పాత్ర పోషించారన్నారు. తాను ఇటీవల ఇచ్చిన గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీశైలం ట్రస్టు బోర్డు మెంబర్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తదితర పదవుల గురించి చెప్తూ భవిష్యత్తులో కూడా తన సహాయ, సహకారాలు యాదవ సామాజిక వర్గానికి ఉంటుందని తెలిపారు. యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే ఇచ్చిన ప్రాధాన్యతకు కృతజ్ఞతగా యాదవ సామాజిక వర్గం ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యేకి ఘన సన్మానం చేశారు. తదుపరి మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్యకు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ రవణమ్మ కు, కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లకు, ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందిన బొర్రా శేఖర్, డిస్ట్రిక్ట్ అకాడమిక్ ఫోరం సభ్యులుగా ఎంపికైన డాక్టర్ పిచ్చయ్యకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత తిమ్మయ్య, కంభం జడ్పిటిసి సభ్యురాలు జ్యోతి, బేస్తవారిపేట జడ్పిటిసి సభ్యులు వెంకట్రాజు, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, వెంకట్రాజు, రవికుమార్, గిద్దలూరు కౌన్సిలర్లు చంద్రశేఖర్, రమేష్, ఆలయ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు శ్రీనివాసులు, ట్రెజరర్ గురువయ్య, చల్లా రమేష్, ఆంజనేయులు, రాష్ట్ర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పిచ్చయ్య, ప్రకాశం జిల్లా అఖిల భారత యాదవ మహా సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్, యాదవ సంఘ నాయకులు పోలయ్య, మహేంద్ర, విజయరామరాజు, రాజశేఖర్, గోపాల్, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com